17 సూర్య
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 23 ఫిబ్రవరి 2024 | పేజీలు 10

## ముఖ్యమంత్రి పర్యటన పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్

శాంతిపురం, మేజర్‌న్యూస్:

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై శాంతిపురం,రామకుప్పం మండలాలలో బహిరంగ సభ,హెలిప్యాడ్ ల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్. ఈ నెల 26 న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కుప్పం నియోజకవర్గము శాంతిపురం, రామ కుప్పం మండల పర్యటన నేపథ్యం లో అందుకు సంబంధించి బహిరంగ సభ,హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాలలో జరుగుతున్న పనులను గురువారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్. రెడ్డప్ప తో కలిసి పరిశీలించిచారు.



రామకుప్పం మండలం రాజుపేట లో హెలిప్యాడ్, శాంతిపురం మండలం గుండు శెట్టిపల్లిలో హెలిప్యాడ్,పార్కింగ్ మఠం హైస్కూల్ వద్ద ఏర్పాటు బహిరంగ సభ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. హెలిప్యాడ్ వద్ద పటిష్టమైన బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ ఉమామహేశ్వర్ రెడ్డి, సంబంధిత మండల స్థాయి అధికారులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వలంటీర్ల సేవలు అభినందనీయం

- ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు వలంటీర్లుతో సాధ్యం
- ఉత్తమ వలంటీర్ల సన్మాన సభలో ఎమ్మెల్యే భూమన స్పష్టం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా నిలిచి, ప్రజలకు విశేష సేవలందిస్తున్న వార్డు వలంటీర్ల సేవలు అభినందనీయమని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతటి కీర్తిప్రతిష్టలు వలంటీర్లతోనే సాధ్యమని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. ఉత్తమ సేవలందించిన తిరుపతి నియోజకవర్గ వలంటీర్లకు సన్మాన సభ గురువారం ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పాల్గొని ఉత్తమ సేవలందించిన వలంటీర్లను సత్కరించి అవార్డులను అందజేశారు. భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ జగనన్న మరోసారి సీఎం కావడానికి వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ ప్రభుత్వం మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుంటుందని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్న మీ వలంటీర్లందరికి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో మూడున్నార లక్షల కోట్ల



రూపాయల సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా అందజేయడం జరిగిందన్నారు. వలంటీర్ల సేవలు అత్యున్నమైనవని, మీ సేవలకు విలువ కట్టలేమన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు రావడాన్ని చూసి సహించలేని కొందరు ద్వేషంతో సంఘ విద్రోహులుగా మిమ్మల్ని విమర్శించడం సహించరానిదన్నారు. జగనన్న ముఖ్య మంత్రి కాకపోతే ప్రజా పథకాలన్ని ఆగిపోతాయని, వలంటీర్ వ్యవస్థనే తొలగిస్తారని భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సి, డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ కరోనా కాలంలో వలంటీర్లే ప్రజలకి సేవలందించారని, వాలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వాన్ని ప్రతి ఇంటికి తీసుకొచ్చిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ప్రజా పథకాలను నేరుగా ప్రజల వద్దకే తీసుకెల్లాలనే లక్ష్యంతో ఏర్పర్చిన వలంటీర్ల వ్యవస్థ చాలా భాగా పని చేస్తున్నదన్నారు. దేశంలోనే వాలంటీరీ వ్యవస్థ ఒక ప్రత్యేకత సంతరించుకున్నదన్నారు. కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా పేద వారే ప్రామాణికంగ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి ఆశయాలకు వలంటీర్ల సహకారం మరువలేనిదన్నారు.

మిగతా 02 ▸▸



తెలుగుదేశం పార్టీ కార్యకర్తల

## కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం

### తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి

కల్లూరు, మేజర్‌న్యూస్:

జిల్లాలో పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. గురువారము మండలం లోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కమ్మపల్లి గ్రామానికి చెందిన సంద్ర వెంకటపతి నాయుడు, పగడాల వారి పల్లికి చెందిన దొరస్వామి నాయుడు కుటుంబాలకు మూడు లక్షల రూపాయలు చొప్పున చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మేము కష్టకాలంలో ఉన్నప్పుడు ఆదుకున్న వారినందరిని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు.

మిగతా 02 ▸▸

తిరుమల సోషియల్ మీడియాలో

## సర్కులేట్ అవుతున్న రమణదీక్షితులు

### ఆరోపణలపై స్పందించిన ప్రధాన అర్చకులు వేణుగోపాల్ దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు

తిరుమల, మేజర్‌న్యూస్:



శ్రీవారి ఆలయంలో ఆగమశాస్త్రబద్ధంగానే పూజా కైంకర్యాలు నిర్వహిస్తున్నాం.రమణదీక్షితులు ఉద్దేశపూర్వకంగానే టిటిడి పై ఆరోపణలు చేస్తున్నారు.రంగనాయకులు మండపంలో రమణదీక్షితులు హయంలోనే మరమ్మత్తు పనులు నిర్వహించారు.ఆలయంలో తవ్వకాలు అంటు రమణదీక్షితులు తరుచు ఆరోపణలు చేస్తున్నారు.రమణదీక్షితులును సియం జగన్ నాలుగు సంవత్సరాలు క్రితమే గౌరవ ప్రధాన అర్చకులుగా నియమించినా విధులుకు హజరుకావడం లేదు రమణదీక్షితులు కుటుంభంలోఎవ్వరు కూడా విధులుకు హజరుకావడం లేదు జీతాలు మాత్రం తీసుకుంటున్నారు. టీషర్ట్,

మిగతా 2లో

02

తిరుపతి టిడిఆర్ బాండ్లులో

## భారీ అవినీతి

### ఎమ్మెల్యే కొడుకు కోసం తిరుపతిలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు

**అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్ జైలు పాలు**

**ఖాయం : మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ సుగుణమ్మ**

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్



తిరుపతి టిడిఆర్ బాండ్లలో సుమారు 4 వేలకోట్లపైగా స్కాం జరిగిందని, మాస్టర్ ప్లాన్ రోడ్లు ద్వారా భారీగా దోచుకున్నారని టిడిపి అధికారంలోకి రాగానే వీటిపై విచారణ చేపట్టి కారకులైన ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ రెడ్డిలు జైలుకు వెళ్లడం కాయమని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ సుగుణమ్మ అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



## గ్రామీణ రోడ్లకు మహర్దశ

### కోమరగుంట రోడ్డును ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి

వెదురు కుప్పం, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు మహర్దశ ఏర్పడినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి తెలిపారు. గురువారం మండలంలోని కోమరకుంట కు 13 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులను పూర్తి పూర్తి చేయించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అద్వానంగా ఉండేవని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రోడ్ల అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులను వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లను నిర్మించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆధ్వానంగా ఉన్న రోడ్డును అభివృద్ధి పరచిన ఉప ముఖ్యమంత్రిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# తిరుపతి టిడిఆర్ బండ్లులో భారీ అవినీతి

మొదటి పేజీ తరువాయి

కాళ్లు పట్టుకొని తన కొడుక్కి తిరుపతి ఎమ్మెల్యే సీట్ తెప్పించుకున్నారని, దీనికి కావలసిన పెట్టుబడిని తిరుపతి లో మాస్టర్ ప్లాన్ రోడ్లతో దోచేసు కుంటున్నారని ఆరోపించారు. స్థానికంగా వైసిపి నాయకులుచేస్తున్న అరాచక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు టీడీపీ ప్రతిగటిస్తూనే ఉన్న అధికార దర్పంతో అధికారుల అండదండలతో వైసీపీ నాయకులు యదేచ్ఛగా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. ప్రభుత్వ అధికారులు ఒకసారి ఆలోచించండి మీకు మరో అవకాశం ఇస్తున్నాం ఇకనైనా మారండి నిజాయితీగా ధర్మాన్ని, న్యాయాన్ని కాపాడండి అని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో యువతను మద్యం, గంజాయి మత్తులో మునిగిపోయారని ఎందుకు పరోక్షంగా వైసిపి కారణమని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా తిరుపతికి వచ్చిన కొత్త, కలెక్టర్లు, టిడిఆర్ బాండ్లపై చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఈ విషయంపై కలెక్టర్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కపిల తీర్థం వద్ద నిర్మించిన మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లీజు లో నెలకు రూ 20 వెలు తక్కువ అద్దెకు ఇచ్చి నెలకు రూ 8 లక్షలు డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు శ్రీధర్ వర్మ, దంపూరు భాస్కర్ యాదవ్, బులెట్ రమణ, పుష్పవతి యాదవ్, బ్యాంకు శాంతమ్మ, అనిత, లక్ష్మీ, విశ్వనాథం, పాల్గొన్నారు.

# వలంటీర్ల సేవలు అభినందనీయం

మొదటి పేజీ తరువాయి

కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ లో 1885 మంది వలంటీర్లకు సేవా మిత్ర అవార్డ్ పేరిట రూ.15,000లు, రూ.2,87,55,000లను, 18 మంది వాలంటీర్లకు సేవా రత్న అవార్డ్ పేరిట రూ.30 వేలు, రూ.5,40,000లను, ఐదుగురు వలంటీర్లకు సేవా వజ్ర అవార్డు పేరిట రూ. 40 వేల చొప్పున రూ.2,25,000లను మొత్తంగా 1908 మంది వలంటీర్లకు రూ.2,90,40,000లను అందజేశామన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు ప్రజలకు నవరత్న పథకాల ద్వారా అండగా వుంట్టున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మనమంతా తోడుగా వుండాలన్నారు. వలంటీర్లు ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చారని ముద్రనారాయణ వలంటీర్లను వుద్దేశించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, దొడ్డారెడ్డి ప్రవళ్ళికా రెడ్డి, కోటూరు ఆంజినేయులు, ఆధం రాధాకృష్ణ రెడ్డి, దూది కుమారి, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, దేవదానం, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, సూపరిండెంట్లు పి.రవి, సురేంద్ర రావు, ఆర్వో సేతుమాధవ్, మేనేజర్ చిట్టిబాబు, శశి, సాహుల్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత వైకాపా ప్రభుత్వం టిడిపి కార్యకర్త లు, నాయకులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లోతెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి నాయకులు కార్యకర్తలు అభిమానులు కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, రామనాథ నాయుడు, ధనంజయ నాయుడు, కృష్ణ నాయుడు, రాష్ట్ర టి ఎన్ జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి రవి నాయుడు, భాస్కర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సోషియల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న రమణధీక్షితులు

మొదటి పేజీ తరువాయి

లుంగి ధరిస్తే క్రిస్టియన్‌గా పేర్కొన్న రమణధీక్షితులు ఆరోపణలు చేసే సమయంలో ధరించినవి కూడా టీషర్ట్,లుంగియ్యే.టిటిడి ఉదాశినంగా వ్యవహరిస్తూండడంతోనే రమణధీక్షితులు తరుచు ఆవాస్త ఆరోపణలు చేస్తూన్నారు.రమణధీక్షితులు పై టిటిడి చర్యలు తీసుకోని భక్తుల మనోభావాలను కాపాడాలి.

# శ్రీకాళహస్తి పట్టణం మొబైల్ షాప్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:

శ్రీకాళహస్తి వాయులింగేశ్వర మొబైల్ షాప్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్. షాహిర్, ప్రధాన కార్యదర్శిగా సురేంద్ర యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా కేహెచ్ ప్రసాద్ ఎంపికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా జుంలేషా, కోశాధికారిగా హుమాయున్, ఉప కార్యదర్శులుగా శరత్, శంకర్, అరుణ్, పీఆర్వోగా ముబారక్, ఏపీఆర్వోగా షఫీ, సభ్యులుగా వెంకటాద్రి, మోహనకృష్ణ, ఫిరోజ్, వినోద్, శివచంద్ర క్రాంతి ఎన్నికయ్యారు. మొబైల్స్ సేల్స్, సర్వీస్ దుకాణాల యజమానుల సమస్యల పరిష్కారానికై శ్రీకాళహస్తి వాయులింగేశ్వర మొబైల్ షాప్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కలిసికట్టుగా పనిచేస్తుందని ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తెలిపారు.





# దామాషా ప్రకారం బిసిలకు సీట్లు కేటాయించాలి

## బీసీలంతా ఐక్యతతో హక్కులను సాధిద్దాం

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేనన శంకరరావు సిలుపు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్

రానున్న ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు సీట్లు కేటాయించి ప్రదరించాల్సిన అవసరం ఉందని, ఈమేరకు బీసీలంతా ఐక్యతతో ముందడుగు వేసి హక్కుల సాధనతో అభివృద్ధి పథంలో పయనించేందుకు సన్నిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసవ శంకరరావు పిలుపు నిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఓ ప్రవేటు కల్యాణ మండపంలో బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పెత్తందారుల ఆధిపత్యంలో అనైకత్యతో బీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనుకబాటు తనానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేడ్కర్, పూలే ఆశయాల సాధనే లక్ష్యంగా బీసీలు సమైక్యతతో సాగాలన్నారు. రాజకీయాలకు అతీతంగా బీసీ సామాజిక వర్గం అభ్యున్నత కోసం గత వారం రోజులుగా అన్ని జిల్లాల్లో పర్యటన చేపడుతూ బీసీలను చైతన్యపరచడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో చేపట్టిన ఈ బీసీల ఆత్మీయ సమావేశంలో పలు అంశాలపై చర్చించి ఐక్యతతో సమైక్యం కావాలని నిర్ణయించినట్లు తెలిపారు. మీరెంతో మీకెంత.... మేమెంతో మాకంత, ఎవరెంతో వారి కంత... అన్న అత్యుత్తమ ప్రజాస్వామిక బహుజన వాదాన్ని ఆమోదించేలా అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 50 శాతానికిపైగా నున్న బీసీ వర్గాలకు 90 ఎమ్మెల్యే స్థానాలు, 13 ఎంపీ స్థానాలను అన్ని రాజకీయ పార్టీలు విధిగా కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు. అంతేకాక అధిక బీసీలున్న నియోజకవర్గాలలో అన్ని పార్టీలు ఎన్నికల్లో తమ తమ పార్టీ అభ్యర్థులుగా బీసీలనే నిలపాలన్నారు. బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన రాజకీయ లిపార్టీలకు తమ మద్దతు ఉంటుం దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, బీసీ విద్యార్థి సంఘ నేత వాను, ఉపాధ్యక్షుడు మధు మార్గాచారి, రాయలసీమ కో ఆర్డినేటర్ జ్ఞాన జగదీష్, బీసీ సంఘర్షణ సమితి నేత బుసగాని లక్ష్మయ్య, విశ్వబ్రాహ్మణ సంఘనేత ఉమాపతి, ఈడిగ సంఘ నేత నారాయణ స్వామి గౌడ్, దేవంఘ సంఘ నేత గిరిప్రాసద్, మహిళా అధ్యక్షురాలు యశోద, యువజన విభాగం నేత శ్రీనివాసులు, బీసీలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరితో తిరుపతి జిల్లా ఆర్టీసీ ఆర్ఎం చెంగల్ రెడ్డి,

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :

ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మాజీ ఆఫ్కో డైరెక్టర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, వైసీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు మిద్దెల హరిని తిరుపతి ఆర్టీసీ రీజనల్ మేనేజర్ చెంగల్ రెడ్డి గురువారం శ్రీకాళహస్తిలో మర్యాద పూర్వకంగా కలిశారు. మిద్దెల హరి ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ గా నియామకాం కావడంపై పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం తిరుపతి జిల్లాలో ఆర్టీసీ బస్టాండ్ల పరిస్థితిపై మిద్దెల హరి ఆర్ఎం ద్వారా ఆరా తీశారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ లో మౌళిక వసతుల పరిస్థితి అధ్వానంగా ఉన్నాయనీ, వెంటనే బస్టాండ్ ఆధునీకరణకు ప్రతిపాదనలు పంపాలని ఆర్ఎం చెంగల్ రెడ్డిని, డిపో మేనేజర్ రాజవర్ధన్ రెడ్డిని ఆదేశించారు. శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక పట్టణం కావడంతో ఆధునీకరణ పనుల్లో ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అందుకోసం అవసరమయ్యే నిధులు సత్వరమే విడుదలయ్యేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా శ్రీకాళహస్తి బస్టాండ్ కు కొత్త బస్సులు ఏర్పాటయ్యేలా చేస్తానని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని బస్టాండ్ లని తనిఖీ చేసి మౌళిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సీటీఎం భాస్కర్ రెడ్డి, మునిచంద్ర, వై డి కుమార్ పాల్గొన్నారు. చేనేత, జౌళి శాఖ ఎండి పిచ్చేశ్వరరావు, పీవీ సుబ్బానాయుడు కూడా మిద్దెల హరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజల నమ్మకమే వలంటరీల సేవలు

పెనుమూరు, మేజర్‌న్యూస్: ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న వాలంటీర్లలో ఉత్తమ సేవలను అందిస్తున్న వారికి ప్రతీ ఏడాది ప్రభుత్వం 'వాలంటీర్లకు వందనం' అనే కార్యక్రమం ద్వారా పురస్కారాలు అందిస్తున్న విషయం విధితమే. గత రెండేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వం.. వరుసగా మూడో ఏడాది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డుల వారి సేవలను గుర్తించి అందిస్తూ ఉందని ఎంపీడీవో కోవి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, జిల్లా వైకాపా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డిలు పాల్గొన్నారు. మండలంలోని గ్రామ/వార్డు లలో వాలంటీర్లు తమ పరిధిలోని 50/100 కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నందుకు. ఈ సత్కారం అందిస్తూ ఉందని, కనీసం సంవత్సర కాలంగా నిరంతరాయంగా సేవలందిస్తున్న వాలంటీర్లకు, వారు అందించిన సేవల ఆధారంగా మూడు కేటగిరీల్లో పురస్కారాలు అందించనున్నారు. మండలంలోని 196 మంది వాలంటీర్లకు గాను పులికల్లు పంచాయతీకి చెందిన పి అనురాధ సేవా వజ్ర పురస్కారణ అందుకోవడం మండలానికి గర్వకారణం అన్నారు. అలాగే సేవా రత్న అవార్డుకు మండలం నుండి అయిదు మంది వాలంటీర్లు ఎంపిక కావడం, 190 మందికి సేవా మిత్రా అవార్డులు రావడం ఎంతో ఆనందదాయకమన్నారు. అనంతరం అవార్డు గ్రహీతలైన వాలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు , కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కోలా ఆనంద్‌కి ఓటెయ్యండి.

## బిజెపి పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు.

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షరాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు మేరకు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనల మేరకు, పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు సహకారంతో శ్రీకాళహస్తి పట్టణంలోని 4 వ వార్డు ఏనుగుల గుంటలో ఇంటింటికి నరేంద్ర మోడీ కోలా ఆనంద్ కు మార్ కరపత్రాలు పంచుతూ ఈ



కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్నాథ్, పట్టణ ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు పుణ్యం ఢిల్లీ కుమార్ , చెన్నం శెట్టి సుబ్రహ్మణ్యం, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పెద్దపాలెం రవి ఆచారి, తొట్టంబేడు మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కాని రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.డి.ఉమాదేవి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని గురువారం మహిళా వర్సిటీలోని హ్యూమానిటీస్ బ్లాక్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ వి ఆయుర్వేద కళాశాల డాక్టర్ ఎజూష విచ్చేసి టీచింగ్, టీచింగ్ స్టాఫ్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలకు సంబంధించిన సలహాలు సూచనలను అందించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ డి. ఉమాదేవి మాట్లాడుతూ పురాతన కాలం నుండి ఆయుర్వేద వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ ఆయుర్వేద వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని తెలిపారు.

## శెట్టిపల్లి న్యూ మంగళం గ్రామపంచాయతీ అభివృద్ధిపై విచారణ జరిపించాలి



**మంగళం, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థలో శెట్టిపల్లి పంచాయతీ నుండి విలీనం కాబడిన మిగిలిన హేబిటేషన్‌తో ఏర్పడిన న్యూ మంగళం గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధిపై బహిరంగ విచారణ జరపాలని పంచాయతీ వార్డు సభ్యులు కారుమంచి మధు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ మంగళం గ్రామపంచాయతీలో ప్రస్తుతం వేస్తున్న సిమెంట్ రోడ్డు, చంద్రగిరి నియోజకవర్గానికి వస్తాయా లేదా తిరుపతి నగరపాలక సంస్థలో ఉన్నాయా అన్న విషయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇప్పటివరకు పంచాయతీ అభివృద్ధి కొరకు ఏపీ నిధులు ఎక్కడెక్కడ ఉపయోగించారో పూర్తి వివరాలను బహిరంగగా పంచాయితీ ప్రజల ముందు అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయ, ఖర్చు, ఆడిట్ వివరాలను ప్రజలకు నివేదిక ఇవ్వాలని కోరారు.

## ఎమ్మెల్యే భూమనకు రాజేష్ కృతజ్ఞతలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని సత్యవేడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, అభ్యర్థి నూకతోట రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గురువారం పద్మావతి పురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.

## కమ్మోళ్ల పల్లె సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలోని బండకింద పల్లి గ్రామపంచాయతీ, కమ్మోళ్ల పల్లె సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి శవం గురువారం బయటపడింది. కల్లూరు సీఐ శ్రీనివాసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి (40) సుమారు మూడు రోజుల క్రితం కమ్మోళ్ల పల్లె సమీపంలో వ్యవసాయ పొలాల్లో మృతి చెందారు. గురువారం ఉదయం కమ్మోళ్ల పల్లె గ్రామస్థులు మృతి చెందిన శవం వాసన రావడంతో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, వీఆర్‌ఏ ఇర్ఫాన్ కు సమాచారం ఇచ్చారు. దీంతో వారు రొంపిచెర్ల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కల్లూరు సీఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ తులసీరామ్ లు సంఘటన స్థలానికి వెళ్లి శవాన్ని పరిశీలించారు. మృతుడు తెలుపు రంగు కలర్ షర్ట్ పై సిమింట్ కలర్ నిలువు గీతలు గల ఫుల్ షర్ట్ ధరించి వున్నారని అన్నారు. మెరూన్ కలర్ ఫుల్ డ్రాయర్, నలుపు పచ్చ రంగులలో పూల డిజైన్లలో గల పంచె కట్టుకొని వున్నారని అన్నారు. అయితే మృతుడు ఇక్కడ వాడు కాదని, బయట రాష్ట్రాలు చెందిన వాడుగా ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఎక్కడైనా మిస్సింగ్ కేసులు వున్నా, ఇళ్ల నుండి వచ్చి తప్పి పోయిన వారు వున్న 9440900709, 9490617885 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టుమార్టం కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# కార్డియోవాస్కులర్ కేర్‌లో అగ్రగామిగా ఆస్టర్ నారాయణద్రి

**- విజయవంతంగా 200 గుండె శాస్త్ర చికిత్సలు**
**- సిఓఓ డాక్టర్ శ్రీధర్ ముని**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్లో అత్యధిక విజయవంతమైన 200 కార్డియోథొరాసిక్, వాస్కులర్ (సిటివిఎస్) శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్స్ చీప్ ఆపరేటింగ్ ఆఫీసర్(సిఓఓ)డాక్టర్ శ్రీధర్ ముని తెలిపారు. గురువారం రేణిగుంట మార్గంలోని ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అత్యంత అధునాతమైన పరికరాలతో ప్రపంచ దేశాలలో మెరుగైన వైద్య సేవలను ఆస్టర్ అందిస్తోందన్నారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో గుండె శస్త్ర చికిత్సలలో అత్యంత నైపుణ్యం కలిగిన డాక్టర్ త్రిలోక్ అతి తక్కువ కాలంలో 200 ఓపెన్ హార్ట్ సర్జరీలను చేయడం అభినందనీయమన్నారు.

తమ హాస్పిటల్ విశేషమైన మైలురాయిని దాటిందన్నారు. అందులోనూ 90 శాతం సర్జరీలను ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా చేసి పేద ప్రజల ప్రాణాలను అధుకున్నామన్నారు. డాక్టర్ త్రిలోక్ నైపుణ్యం కార్డియాక్ బైపాస్, వాల్వ్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు, వాస్కులర్ సర్జరీలు, థొరాసిక్ సర్జరీలతో సహా అనేక రకాల విధానాలను కలిగి ఉందని, వీటన్నింటిని అయన ఖచ్చితత్వం, అనుభవంతో 100 శాతం విజయవంతంగా చేయగలుగుతున్నారన్నారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ త్రిలోక్ మాట్లాడుతూ ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్‌లో అన్ని విభాగాలు ఒకే చోట ఉండడం, ముఖ్యంగా గుండెకు సంబంధించిన అత్యాధునిక పరికరాలు, వసతులు అందుబాటులో ఉండడం వల్లనే ఇంతటి విజయం సాధించగలిగామన్నారు. ఆస్టర్ వారి ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేనిదని తెలిపారు. యాజమాన్యం, వైద్య బృందం సహ కారంతో మరిన్ని సర్జరీలను విజయవంతంగా నిర్వహించగలనని ఆశాభవం వ్యక్తం చేశారు. హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సునందకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇంత తక్కువ వ్యవధిలో అద్భుతమైన సక్సెస్ రేటును సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి శస్త్రచికిత్స ప్రక్రియలో డాక్టర్ త్రిలోక్ అంకితభావం, నైపుణ్యం, రోగుల జీవితాలపై సానుకూల ప్రభావం చూపుతుందని ప్రశంసించారు. డైరెక్టర్ ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ అత్యంత శ్రద్ధతో, వృత్తి నైపుణ్యంతో సమాజంలోని ఆరోగ్య సంరక్షణ అవసరాలను అందించడంలో అచంచలమైన అంకితభావాన్ని ప్రదర్శించినందుకు డాక్టర్ త్రిలోక్‌కి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డు వలంటీర్లు సేవలు ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారం

**- వైసీపీ మహిళా నేత బియ్యపు పవిత్ర రెడ్డి**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండల ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ, వార్డు వలంటీర్లకు సేవావజ్ర-సేవరత్న- సేవా మిత్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తొట్టంబేడు మండల ఇంఛార్జి పవిత్ర రెడ్డి బియ్యపు పాల్గొన్నారు. సేవవజ్ర - సేవమిత్ర-సేవరత్న వచ్చిన వలంటీర్లకు పవిత్రరెడ్డి, ఉన్నం వాసుదేవ్ నాయుడు వారిని సన్మానించి సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగనన్న ప్రతి సభలోనూ నాకు వలంటీర్ వ్యవస్థ, సచివాలయం వ్యవస్థ రెండు కళ్ళ లాంటివి అని అంటారు. జగనన్న వలంటీర్ల వ్యవస్థను తీసుకుని వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ ఆ వ్యవస్థను చూసి హేళనగా మాట్లాడినారు. అదే వ్యవస్థ కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా ప్రజలకు సేవ చేశారు. ప్రధానమంత్రి సైతం మన జగనన్న తీసుకొచ్చిన వలంటీర్స్ కరోనా సమయంలో చేసిన సేవను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవ్ నాయుడు,వైస్ ఎంపిపి గెరత రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మని నాయుడు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ భాస్కర్, ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపీటీసీలు, సర్పంచ్లు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వార్డు వాలంటీర్ల సన్మాన కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు

# పదిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సర్పంచ్ ఇబ్రహీంఖాన్ అన్నారు. ఆయన గురువారం రొంపిచెర్ల ఉర్దూ ఉన్నత పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొంపిచెర్ల గ్రామపంచాయతీలో ఉన్న ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక పాఠశాలకు ముగ్గురికి చొప్పున రూ.5వేల నుంచి రూ.10 వేల వరకు నగదు పురస్కారాలను అందజేస్తామని ప్రకటించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు సౌకర్యంగా అన్ని వసతులను కల్పించిందన్నారు. అలాగే గత ఏడాది పది ఫలితాల్లో 100 శాతం ఫలితాలతో ఉర్దూ ఉన్నత పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈ ఏడాది కూడా 100 శాతం ఫలితాలతో మండలంలో మొదటి స్థానంలో ఉంచి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరైన విద్యార్థులకు షీల్డ్ లను ప్రధానం చేశారు. అలాగే ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, పాఠశాల కమిటీ చైర్మన్ సైఫుల్లా ఖాన్, బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లోకనాథ రెడ్డి, ఉపాధ్యాయులు అక్బర్ బాషా, శ్రీనివాసులు, కృష్ణయ్య, వైకాపా నాయకులు చిన్న నాగరాజ, కరీముల్లా, అలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు సీఎం అయిన వెంటనే

# స్వర్ణ కుప్పంగా మార్చడం ఖాయం

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా



**రామకుప్పం, మేజర్‌న్యూస్:** అభివృద్ధి శూన్యంగా మార్చిన కుప్పాన్ని త్వరలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్న చంద్రబాబు నాయుడు ద్వారానే మళ్లీ స్వర్ణ కుప్పంగా మార్చడం ఖాయమని గాజులఖాదర్ బాషా పేర్కొన్నారు. రామకుప్పం మండలం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కేంద్ర ఎన్నికల అధికారుల ఆదేశాలను ధిక్కరించి వాలంటీర్ల ద్వారా ఎన్నికలలో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు వైకాపా నేతలు ప్రజలకు ఏమి చేసింది లేక ప్రజల దగ్గరకు వెళ్లలేక ముఖం చాటేసుకొని వాలంటీర్లను అడ్డం పెట్టుకొని వారి ద్వారా వైసీపీకి ఓటు వేయాలని లేకుంటే పథకాలు ఆపివేస్తామని భయపెట్టిస్తున్నారని తెలిపారు ఈ చర్యల వల్ల తమ ఓటమిని అంగీకరించి ప్రభుత్వ యంత్రాంగం, వలంటీర్ల ద్వారా నెగ్గాలని చూస్తున్నారు స్థానిక ఎమ్మెల్సీ భరత్ నియోజకవర్గ ప్రజలకు ఏమి చేశారని శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా అని చెప్పి ప్రశ్నించారు ముఖ్యమంత్రి పర్యటన మూడుసార్లు వాయిదా పడటానికి అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు హంద్రీనీవా కాలువలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తికాగా కేవలం ఇరవై శాతం పనులను పూర్తి చేయకుండా ఎన్నికలు దగ్గర వస్తున్న సమయంలో తూతూ మంత్రంగా హంద్రీనీవా ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని చెప్పారు కాలువల ద్వారా చెరువులకు నీళ్లు పంపి అప్పుడు మేము సిద్ధం రావాలి కానీ బూటకపు మాటలతో ఉత్తుత్తి పనులు చేస్తే ప్రజలు వైసిపిని ఇంటికి పంపించేందుకు సంసిద్ధంగా ఉన్నారని తీవ్రంగా దుయ్యబట్టారు 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవిత చరిత్ర 14 సంవత్సరాలు పనిచేసిన ముఖ్యమంత్రి నోటి ద్వారా ఎప్పుడు దుర్భాష పదజాలాలు రాలేదన్నారు కుప్పం అభివృద్ధి ప్రదాత ఎవరంటే చంద్రబాబు నాయుడు అని ప్రతి ఒక్కరి నోట వినిపిస్తున్న మాట అని చెప్పారు చెప్పుకునేది ఏమీ లేక కుప్పం వైసిపి నాయకులు దుర్భాష పదజాలాల వాడటం మంచిది కాదని హితవు పలికారు. ఇప్పటి ఒక వైసీపీ నాయకునికి ప్రాణహాని ఉంటే అతనిని కాపాడింది చంద్రబాబు నాయుడు కాదా అనే విషయం ఆయన అంతర్మాదనం చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఆలోచించి మాయమాటలు మానుకోండి అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ కోఆప్షన్ సభ్యులు సర్దార్ మాజీ షాది ఖానా కమిటీ చైర్మన్ ఆన్సర్ రామకుప్పం మండల మైనార్టీ నాయకుడు సలాం క్లస్టర్ ఇంచార్జ్ రఫీ నవాజ్ భాయ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 24న మాదక ద్రవ్యాల నిషేధంపై ర్యాలీ

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** డ్రగ్స్, మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థుల్లో అవగాహన నిమిత్తం ఈ నెల 24న చిత్తూరులో 'స్టూడెంట్స్ ఎన్ టైటిల్మెంట్ ర్యాలీ ఫర్ యాంటీ డ్రగ్స్' చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ జాన్ శామ్యూల్ కిమ్ తెలిపారు. చిత్తూర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోతుందన్నారు. భావితరాలైన యువత డ్రగ్స్ బారినపడిన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలపై విద్యార్థుల్లో అవగాహన కలిగించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ఈనెల 24న చిత్తూరులోని శర్మన్ బాలికోన్నత పాఠశాల నుంచి ర్యాలీ ప్రారంభమై, పిసిఆర్ కళాశాల, మిట్టూరు, ఎంఎస్ఆర్ సర్కిల్, దర్గా సర్కిల్, ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, చర్చివీధి, విజయలక్ష్మీ థియేటర్ రోడ్డు, గాంధీ రోడ్ ఎక్స్టెన్షన్, పాత కోర్టు మీదుగా గాంధీ విగ్రహ కూడలి వరకు ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు. అక్కడ ముగింపు ప్రసంగం ఉంటుందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, న్యాయ సేవా సదన్ అధికారులను ర్యాలీలో పాల్గొనాలని సంప్రదించామని పేర్కొన్నారు. యువత, వివిధ సంఘాలు , ప్రజలు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంస్థ న్యాయ సలహాదారు విజయకుమార్, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జోబ్, జాతీయ డైరెక్టర్ నాగరాజు రెడ్డి, ఢిల్లీ బాబు పాల్గొన్నారు.




సమావేశంలో తెలియజేస్తున్న ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జోబ్

---

## వైసీపీ ప్రోత్సాహంతోనే జర్నలిస్టులపై దాడులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైసిపి నేతల ప్రోత్సాహంలోని జర్నలిస్టులపై దాడులు చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మండిపడ్డారు. మీడియా ప్రతినిధులపై దాడులను ఖండిస్తూ గురువారం ఆయన మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి నిజాలను తెలియజేసే జర్నలిస్టులు పై దాడి పత్రికా స్వేచ్ఛకి భంగపాట అన్నారు. ప్రజలు గొంతుగా ఉన్న మీడియాపై పనిగట్టుకుని సిద్ధం సభల ద్వారా జర్నలిస్టులపై దాడులు చూస్తుంటే ప్రభుత్వ పెద్దలే వారిని ప్రోత్సహిస్తున్నట్లు అనిపిస్తున్నదన్నారు. రాష్ట్రంలో మీడియాపై జరుగుతున్న దాడుల, విధ్వంసాలు అరాచకాలు స్వష్టి పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని దొంగ పాలన సాగుతుందని మండిపడ్డారు. నిజాలు తెలిస్తే ఓడిపోతారని భయంతో ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల్లో చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బోయకొండ గంగమ్మ హుండీ లెక్కింపు.. రూ. 83,18,418ల ఆదాయం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయ కొండ గంగమ్మ 56 రోజులకు గాను హుండి లెక్కింపు జరిగినది. అందులో ఎనబై మూడు లక్షలా పద్దెనిమిదివేలా నాలుగు వందలా పద్దెనిమిది రూపాయలు(8318418) నగదు ఇరవై ఆరుగ్రాముల (26) బంగారు, మూడువందలా ముప్పై(330)గ్రాముల వెండి మలేషియా ఒక ఆర్.యం.,ఓమన్ వంద(100) బాసియాలు, ఈరో ఐదు నోటు ఒకటి, ఈరో పది నోటు ఒకటి వచ్చింది.అలాగే రణబేరి గంగమ్మ దేవస్థానంలో అరవై ఐదు వేలా నాలుగు వందలా ఇరవై మూడు రూపాయలు వచ్చినట్లు ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి తెల్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు భారతి, హైమావతి, బుడ్డమ్మ, రాజేష్, బాస్కర్ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి, ఆలయ ప్రధాన అర్చకులు,మదనపల్లి తనిఖీ అధికారి రవి కిరణ్ రెడ్డి ,చౌడేపల్లి పోలీసులు, ఇండియన్ బ్యాంకు పుంగనూరు వారు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



---

## ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి

# ముగిసిన నామినేషన్ ప్రక్రియ

### : ఎన్నికల అధికారి లోకనాథం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఎంప్లాయిస్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ముగిసిందని ఎన్నికల అధికారి యనమల లోకనాథం వెల్లడించారు. ఫిబ్రవరి 28వ తేదీన నిర్వహించే ఎన్నికలకు బుధవారంతో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పూర్తయిందని ఆయన వివరించారు. ఎస్వియూ ఎంప్లాయిస్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్‌కు నిర్వహించే ఎన్నికలలో 9 డైరెక్టర్ పోస్టులకు గాను 18 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని చెప్పారు. ఎన్నికల పోటీలో నిలబడిన అభ్యర్థులందరికీ ఎన్నికల గుర్తును కేటాయించడం జరిగిందన్నారు. యూనివర్సిటీ క్యాంపస్లో ప్రశాంతంగా క్రెడిట్ సొసైటీ ఎన్నికలు నిర్వహించడానికి అభ్యర్థులు తప్పనిసరిగా సూచనలు పాటించాలని వివరించారు. ప్లాస్టిక్ బానర్లను ఉపయోగించరాదని గోడలపై నోటీసులు అంటించరాదని నిషేధించడం జరిగిందని వెల్లడించారు. ఈ సూచనలు సలహాలను అతిక్రమించిన వారిపై అధికారులకు ఫిర్యాదు చేసి వారి యొక్క నామినేషన్‌ను తిరస్కరించడం జరుగుతుందన్నారు.

## అరవ కొత్తూరు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు

# తెలుగుదేశంలో చేరిక

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం అరవకొత్తూరు గ్రామం నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవ కొత్తూరు గ్రామస్తులు వైయస్సార్ పార్టీ నుండి టిడిపిలో చేరడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి అరవకొత్తూరు గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ చెంచయ్య నాయుడు,యూనిట్ ఇంచార్జి సతీష్, జడ్పీటీసీలు సుబ్బారెడ్డి, తిరుపలయ్య, పాపి రెడ్డి, రమేష్, గంగాధర్, శివ, బాలయ్య, భాస్కర్, సురేష్ రెడ్డి, నాగూర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.



తెలుగుదేశంలో చేరుతున్న వైయస్సార్ పార్టీ నాయకులు

# సంస్కృత వర్సిటీలో వివిధ భవనాలు ప్రారంభం

**- వర్చువల్ గా భవనములను ప్రారంభించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో నూతనంగా నిర్మించబడినటువంటి చెలికాని అన్నారావు బహుళ ప్రయోజక క్లాస్ రూమ్ కాంప్లెక్స్, శ్రీవేంకటాచల బాయ్స్ హాస్టల్, హాస్టల్ కార్యాలయం మొ.వాటిని విశ్వవిద్యాలయంలో గురువారం కేంద్ర విద్యాశాఖ, కౌశలవికాస శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వర్చువల్ గా ప్రారంభించారు. ఆన్లైన్లో ఆయన మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరుని పాదపద్మము దగ్గర విరాజిల్లుతున్నటువంటి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత భాషను సంరక్షించడంలో, అదేవిధంగా సంస్కృతీ, సంప్రదాయాలను ప్రచారం చేయడంలో అగ్రగామిగా ఉందన్నారు. అనివార్యకార్యాల వల్ల ముందుగా రావలసినటువంటి ఈ కార్యక్రమానికి నేను రాలేకపోయానని విచారం వ్యక్తం చేశారు. వర్చువల్‌గా మీ అందరితో మాట్లాడే అవకాశం కలగడం చాలా భాగ్యంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ద్వారా ఎన్నో విశేషమైన కార్యాలు సంస్కృత క్షేత్రంలో చేస్తూ దినదినాభివృద్ధి సాధిస్తుందని అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూర్తి ఎంతో చక్కగా విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారని చెప్పారు. ప్రత్యేకించి ఉత్కల పీఠం విశ్వవిద్యాలయంలో స్థాపించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రజతమహోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని వివరించారు. ఉత్కలపీఠం ద్వారా శ్రీజగన్నాథ సాంప్రదాయాన్ని, చైతన్యఫిలాసఫీని, ఆధ్యాత్మిక తత్త్వాలను విద్యార్థులకు ఉత్కల పీఠం ద్వారా అందించడం ఎంతో గొప్పదైన విషయమని వివరించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంస్కృత భాష సంరక్షణకు, భారతీయ సనాతన ధర్మసంరక్షణకు కృత సంకల్పంతో ముందుకు సాగుతున్నారని వివరించారు. భారతీయ సంస్కృతి, సంస్కృతభాష సర్వదా వితయతేతరామ్ అని వివరించారు. విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ. జిఎస్ఆర్ క్రిష్ణమూర్తి మంత్రి కృతజ్ఞతలను తెలియజేసి, వేదికపైనున్న అతిథులచే ఆయనకు సభాముఖంగా స్మృతి చిహ్నాన్ని అందిచడం జరిగినది. స్మృతిచిహ్నాన్ని మంత్రివర్యులకు అందిస్తారన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అభివృద్ధికి అహర్నిశం కృషిచేస్తున్నామని వివరించారు. అందరూ కూడా శ్రీజగన్నాథ మార్గాన్ని అనుసరిస్తూ ముందుకుసాగాలని తెలియజేశారు. ఉత్కలపీఠం యొక్క రజతమహోత్సవాన్ని మహతా వైభవంగా ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. తిరుపతి ఇస్కాన్ మందిరం అధ్యక్షులు రేవతి రమణ దాస ప్రభువు వారి చేత ఉత్కల పీఠం యొక్క సిల్వర్ జూబ్లీ కీర్తి స్థూపాన్ని ప్రారంభించడ జరిగినది. ఆయన మాట్లాడుతూ శ్రీజగన్నాథ సంస్కృతిని సాంప్రదాయాలను ఈ ఉత్కల పీఠం ద్వారా విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు, తిరుపతి నగరవాసులకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తారని ఆయన వివరించారు. ఉత్కల పీఠం ప్రారంభించి 25 సం. పూర్తి చేసుకున్న శుభసందర్భంగా నిర్వాహకులకు అభినందనలు మరియు ఆశీర్వాదాలను తెలియజేశారు. అనంతరం శ్రీస్వామి నారాయణ సంప్రదాయ సంస్థ యొక్క ప్రముఖులు మహామహోపాధ్యాయ సాధుభద్రేశదాస స్వామి వారిచే నైమిశారణ్యంలోని గురుకులాన్ని ఆయన ప్రారంభించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడూతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం భారతీయ సనాతన ధర్మాన్ని సంరక్షించడంలో, సంస్కృతభాషను అందరికీ అందించడంలో చాలా ముఖ్యమైనపాత్ర పోషిస్తుందని వివరించారు. విశ్వవిద్యాలయంలో ఉత్కలపీఠం స్థాపించి 25 సం.పూర్తవుతున్న సందర్భంగా ఈ రజతమహోత్సవాన్ని విశ్వవిద్యాలయంలో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని వివరించారు. అందరికీ శుభాశీస్సులు మరియు అభినందనలు తెలిపారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ వర్కేడి మాట్లాడుతూ ఈ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఒక మినీ భారతమని



ఆయన వివరించారు. ఇక్కడ మనం చూసినట్లయితే వివిధ రాష్ట్రాల్లోని విద్యార్థులు ఇక్కడికి వచ్చి ఇక్కడే విద్యనభ్యసించడం విశ్వవిద్యాలయానికి గౌరవప్రదమని వివరించారు. విశ్వవిద్యాలయాన్ని ప్రగతిపథంలో ముందుకు నడిపిస్తున్న జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.కృష్ణమూర్తిని ఆయన అభినందిచారు. విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ప్రొఫెసర్ హరేకృష్ణ శతపథి మాట్లాడుతూ సంస్కృత భాషను సమర్థవంతంగా బోధించడంలో దేశంలోనే ప్రఖ్యాతిగాంచినటువంటి విశ్వవిద్యాలయం ఈ జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం అని వివరించారు. ఆనాటి ఒడిస్సా ముఖ్యమంత్రి ద్వారా విశ్వవిద్యాలయంలో ఒడిస్సా చైర్‌ను స్థాపించి నేటికి 20 సంవత్సరాలు పూర్తవుతున్న శుభసందర్భంగా ఉత్కల్ పీఠం యొక్క రజతోత్సవ మహోత్సవాన్ని విశ్వవిద్యాలయంలో నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని వివరించారు. శ్రీజగన్నాథుడు, శ్రీవేంకటనాథుడు ఇద్దరూ ఒక్కటే అని వివరించారు. వారి యొక్క ఆశీర్వాదాలు విశ్వవిద్యాలయంపై ఉండాలని వివరించారు. విశ్వవిద్యాలయం ఇంకా ప్రగతిపథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ యొక్క సభ్యులు ప్రొఫెసర్ హరిహర పండా పాల్గొని ఈ యొక్క ఉత్కల పీఠం రజతోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందదాయకముని వివరించారు. భారతీయ సాహిత్యాన్ని సనాతన ధర్మాన్ని సంరక్షించడంలో ఐసిహెచ్ఆర్ ముఖ్యంగా ప్రముఖ పాత్ర వహిస్తుందని, ఐసిహెచ్ఆర్ తరపున ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. వేదికపైనున్న ముఖ్యాతిథులచే శ్రీజగన్నాథ కల్చర్, చైతన్య ఫిలాసఫీ, ఉత్కల మంజూష అనే గ్రంథాలను లోకార్పణం చేయడం జరిగినది. ఉత్కలపీఠం యొక్క సిల్వర్ జూబ్లీ లోగోను ఆవిష్కరించడం జరిగినది. అనంతరం ఉత్కలపీఠం యొక్క డైరెక్టర్ డాక్టర్ జ్ఞానరంజనపండా మాట్లాడుతూ ఈ రజత మహోత్సవాన్ని నిర్వహించడం చాలా భాగ్యంగా భావిస్తున్నానని వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరికి కూడా ఆయన ఉత్కలపీఠం తరపున అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి జగన్నాథ సాహిత్యం అదే విధంగా చైతన్య ఫిలాసఫీ మొ. విషయాలపై ఇక్కడ విద్యార్థులకు ఈ ఉత్కల పీఠం ద్వారా బోధించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన ప్రతి ఒక్కరికి కూడా ఆయన ధన్యవాదసమర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో సభాసంచాలకులు సాహిత్య విభాగం ప్రొఫెసర్ శంకర్ నారాయణ, వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, రీసెర్చ్ స్కాలర్స్, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి పరామర్శ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై ఒంగోలు పట్టణంలో గత మూడు రోజులు ముందు ఆస్తి వివాదాలు ఆర్థిక లావాదేవీలు సందర్భంగా డాక్టర్ హాస్పటల్ కి పిలిపించి రాడ్డుతో తల వెనుక భాగంలో కొట్టడంతో రక్త స్రవం తో కుప్పకూలిపోయి స్పృహ కోల్పోయిన పరిస్థితిలో వారి కార్ డ్రైవర్ కేకలు అరుపులు విని హాస్పిటల్ లోపలకి ప్రవేశించడంతో ఆయనను లిఫ్ట్ ద్వారా తీసుకొచ్చి కారులో ఎక్కించుకుని వేరే హాస్పిటల్ లో చేర్చి ప్రాణాలు కాపాడరు. అనంతరం 2రోజుల తర్వాత విజయవాడలో స్వగృహంకి తీసుకొచ్చి విశ్రాంతి పొందుతుండగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు మాజీ కౌన్సిలర్ దేవి మోహన్, సురేష్ నాయుడు, హరి, తదితర నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## అయుబ్ ఖాన్‌కు డాక్టరేట్ ప్రదానం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరుకు చెందిన ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ వ్యవస్థాపకులు పి అయూబ్ ఖాన్ ను గౌరవ డాక్టరేట్ వరించింది. తెలంగాణకు చెందిన స్ప్రింగ్ ట్యూలాజికల్ యూనివర్సిటీ సికింద్రాబాద్ వారు సామాజిక సేవ, మతసామరస్యం పరమత సహనంపై ఆయన చేస్తున్న కృషిని గుర్తించి యూనివర్సిటీ డైరెక్టర్ మార్టిన్ కర్టిగా ఈ గౌరవ డాక్టరేట్ ను తెలంగాణలోని సికింద్రాబాద్ లో అందజేశారు. సామాజిక సేవతో పాటు మతసామరస్యాన్ని ప్రోత్సహించడంతో పాటు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు గాను ఆయనను గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేశారు. అయుబ్ ఖాన్ కు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు అభినందనలు తెలిపారు.

## అమరావతి రాజధాని రైతులు కష్టాలు ఈ సినిమాలో స్పష్టంగా ఉన్నాయి

**- తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని విజయలక్ష్మి థియేటర్లో అమరావతి రాజధాని ఫైల్స్ సినిమాని తెలుగుదేశం కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి చూశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చి రాష్టం అభివృద్ధికి తొడ్పడి ఈ ప్రభుత్వంలో రైతులు పడుతున్న కష్టాలను కళ్ళకు కట్టినట్టు చూపించారని రైతులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అమరావతి రాజధాని ఫైల్స్ సినిమా చూడాలని కోరారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




రాజధాని ఫైల్స్ సినిమా థియేటర్ వద్ద బొజ్జల సుధీర్ రెడ్డి

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**- ఎస్పీడీసీఎల్ సిఎండికి ఏఈసిఏ జి 3045 యూనియన్ విజ్ఞప్తి**

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** ఎస్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్నటువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే. సంతోష రావుకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం సుధాకర్, తిరుపతి ఆపరేషన్ అధ్యక్షుడు గుణ, జనరల్ సెక్రెటరీ చంద్ర విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం నందు సీఎండీని మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్పీడీసీఎల్ పరిధిలో పని చేస్తున్నటువంటి కార్మికులకు ఈపీఎఫ్ 15 వేల రూపాయలు వేతనం మీద చెల్లించాలన్నారు. సబ్స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటువంటి కార్మికులకు పెయిడ్ హాలిడేస్ అరియర్స్ 2018 నుండి



2022 ఏప్రిల్ వరకు చెల్లించాలని కోరారు. ప్రతి సబ్ స్టేషన్ లోనూ అన్ స్కిల్డ్ నియామకం తక్షణం చేపట్టాలన్నారు. తిరుపతిలో కొత్తగా నిర్మించినటువంటి కంటైనర్ సబ్స్టేషన్లలో నైపుణ్యంతో కూడిన షిఫ్ట్ ఆపరేటర్ నియామకం జరగాలని అన్నారు. ఫీల్డ్‌లో పని చేస్తున్నటువంటి కార్మికులకు పెయిడ్ హాలిడేస్ చెల్లించాలని, నిర్మించిన సబ్ స్టేషన్లలో వెంటనే నియామకం చేపట్టాలని కోరారు. విద్యుత్ కార్మికులకు చెల్లిస్తున్నటువంటి ఈఎస్ఐ,ఈపీఎఫ్,ఐడి ప్రూఫ్ ఏఈ సమక్షంలో కాంట్రాక్టర్ ఇవ్వవలసిందిగా కోరుతున్నామని అన్నారు. అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్నటువంటి కార్మికులతో ప్రతినెల మూడో శుక్రవారం గ్రీవెన్స్ డే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సీఎండి మాట్లాడుతూ.. వెంటనే పై విషయాలపై సిజిఎం హెచ్‌ఆర్డి వారికి ఆదేశాలు జారీ చేస్తానని తెలియజేశారు.

## మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో అమృత్ కాల్ విమర్స్ వికసిత్ భారత్ ఏ2047



**గంగవరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మరియు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి వారి సూచనల మేరకు గురువారం 2047 సంవత్సరాలు భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఏ విధంగా రూపుదిద్దుకో బోతుంది అనే అంశం పైన జాతీయ సదస్సు జరిగినదని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన అత్తికొద్ది కళాశాలల్లో ఒకటి కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చెన్నైకి చెందిన రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ యొక్క డిప్యూటీ డైరెక్టర్ మరియు శాస్త్రవేత్త అయిన వెంకటరమణ విచ్చేసి, మన దేశం సాధిస్తున్న అభివృద్ధి (అన్ని రంగాలలో), దీనికి సంబంధించిన అనేక విషయాలను ఇంజనీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులకు వివరించారని రవీంద్రబాబు తెలిపారు. సభికులు లేవనెత్తిన అనేక సందేహాలను వెంకటరమణ నివృత్తి చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎం ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ముఖ్యఅతిథిగా వెంకటరమణ, శర్వనణన్ హెచ్ ఓ డి లు, కోఆర్డినేటర్ డా. మురళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ జిల్లా సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి మందా రామనాథం

**సోమల, మేజర్‌న్యూస్:** ఈ నెల 27వ తేదిన తిరుపతిలో ఎంఆర్పీయస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే సమీక్షా సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి మందా రామనాథం కోరారు. గురువారం సోమల సంతగేటు వద్ద ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నేతలతో జిల్లా మాజీ యువసేన అధ్యక్షుడు మాటూరి మురళి అధ్యక్షతన సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. మండలంలోని మాదిగలంతా ఐకతాటితో అధిక సంఖ్యలో సమావేశానికి తరలివచ్చి సభను విజయవంతం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశాఖ మండల అధ్యక్షుడు ప్రభు కుమార్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ప్రకాష్, మాజీ అధ్యక్షుడు రవి, సీనియర్ యంఆర్పీఎస్ నేతలు మొగలీశ్వరయ్య, వెంకటరామయ్య, మణీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ జూనియర్ కళాశాలకి ప్రొజెక్టర్ వితరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ జూనియర్ కళాశాలకి 1973–75కి చెందిన ఇంటర్ పూర్వ విద్యార్థులు పాదిరి ద్వారకనాథరెడ్డి, దామోదర్ రెడ్డి తరపున ప్రొజెక్టర్‌ను వితరణ చేశారు. ఈ మేరకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబుకు పూర్వ విద్యార్థులు ప్రొజెక్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు నిర్వహించేందుకు ప్రొజెక్టర్‌ను వితరణగా అందజేశామన్నారు. ఈ సందర్భంగా దాతలకు ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలం లోని డిఎం పురం పంచాయతీ పరిధిలో ఉన్న కరవాట కండ్రిగ గ్రామం చెందిన కిషోర్ యాదవ్ జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమ అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పా టు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరి గింది. ఈ కార్యక్రమంలో వృద్ధులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన రాజస్థాన్ రాష్ట్ర ఎన్ ఎఫ్ ప్రతినిధులు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖం ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన నేచురల్ ఫామింగ్ ప్రతినిధులు సందర్శించారు. గురువారం రామచంద్రపురం మండలంలో కుప్పంబాదు యూనిట్ రాయల చెరువు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను రాజస్థాన్ రాష్ట్ర న్యాచురల్ ఫామింగ్ ప్రతినిధులు 11 మంది సందర్శించి, విధివిధానాలను డిపిఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే ఏటీఎం, ఏ గ్రేడ్, పిఎండిఎస్ పద్ధతులపై మండల ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, మండల టీం లీడర్ విమల, ఎంటి రాగమ్మ, యూనిట్ ఇన్చార్జులు, ఫార్మా సైంటిస్టులు, ఐసిఆర్పిలు రైతులు పాల్గొన్నారు.

# బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపునకు కృషి చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత పట్టణ అధ్యక్షులు అద్దంకి కిట్టు పట్టణ యువత ప్రధాన కార్యదర్శి ఎన్ వినయకుమార్ ఆధ్వర్యంలో వాయిస్ ఆఫ్ ద శ్రీకాళహస్తి యూత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ అధ్యక్షులు విజయకుమార్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు అక్కింతల కృష్ణ యాదవ్ హాజరై రాబోవు ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపుకు యువత చేయవలసిన పనులు వివరించి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత సభ్యులు ప్రతాప్, మాజీ తెలుగు యువత పట్టణ అధ్యక్షులు నాగమల్లి దుర్గ ప్రసాద్, ఎస్సీ పట్టణ అధ్యక్షులు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎస్సీ పార్లమెంట్ అధ్యక్షులు సుబ్బయ్య, వజ్రం కిషోర్, తెలుగు యువత సభ్యులు జయప్రకాష్, సాయి నాయుడు, మీర్జా, సుజీత్, రామకృష్ణ, సిద్దలయ్య, దిలీప్, మీర్జా, బాలు, భారత్, మురళి, భాస్కర్, లోకేష్, మహేష్, వివేక్, రాకేష్, పవన్, బాలాజి, రామచంద్ర, యశ్వంత్, రాజ శేఖర్, సుబ్రమణ్యం, దండపాని, అరిఫ్, ముజీబ్, సాయి, నవీన్, పట్టణ యువత పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** రైతులు నాగలి పట్టి, పొలం దున్ని పండించిన పంటలకు గిట్టుబాటు ధర అడిగితే మోదీ ప్రభుత్వం ఉగ్రవాదులపై ఏకే 47 తుపాకులు ఎక్కుపెట్టి కాల్చినట్లుగా అన్నదాతలపై కాల్పులు జరపడం ఒకరి ప్రాణాలను బలి తీసుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్యని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. హర్యానా సమీపంలో రైతుల పై పోలీసులు పాశవికంగా కాల్పులు జరపడంతో ఒక రైతు మృతి చెందడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తిరుపతిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఏడాదికి పైగా ఢిల్లీలో రైతులు ఆందోళన చేశారని గుర్తు చేశారు. వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఆ తరువాత పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కేంద్రం రైతులకు చేస్తున్న అన్యాయాలను ఏమాత్రం సహించడానికి సిద్ధంగా లేని రైతాంగం ఈసారి తాడోపేడో తెలుసుకోవడానికి సిద్ధమైందన్నారు. వేలాది మంది రైతులు ఢిల్లీ ముట్టడికి సిద్ధమయ్యారని దీనిని ఏమాత్రం భరించడానికి సిద్ధంగా లేని మోదీ ప్రభుత్వం వేలాదిమంది పోలీసులను అడుగడుగునా మోహరించిందన్నారు. వారిపై టియర్ గ్యాస్, ఏ కె 47 తుపాకులు ఎక్కుపెట్టి, ముళ్ళ కంచెలు వేసి, రోడ్డుకు అడ్డంగా గోడలు కట్టి భయపెట్టిదానికి ప్రయత్నించిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు కోసం ప్రాణ త్యాగాలకైనా వెనుకాడేది లేదని భూమి పుత్రులు పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. పోలీసుల కాల్పుల్లో రైతు మృతి చెందడానికి బాధ్యత వహిస్తూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి, హోమ్ మినిస్టర్, అలాగే ప్రధాని మోదీ తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు. వెంటనే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని లేకుంటే దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా భారీ ఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుపతి నగర కమిటీ సభ్యులు కుదుం విజయ్ కుమార్, ఐఎఫ్టియు నాయకులు ముని కుమార్, ఆటో యూనియన్ నాయకులు ఎస్. సుబ్రహ్మణ్యం రెడ్డి, కే.లోకేష్, కే నారాయణ రెడ్డి, బి.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు తెదేపా చేయూత

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు తట్టుకోలేక తర్వాత చెంది మృతి చెందిన కుటుంబాలను తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అదుకుంటుందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భార్య భువనేశ్వరి అన్నారు. పెద్దపంజాణి మండలం శివాడి పంచాయతీలో నిజం గెలవాలి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు అరెస్టు సందర్భంగా శివాడి గ్రామానికి చెందిన కనకరాజు, కత్తార్లపల్లికి చెందిన శంకరప్పలు మృతి చెందారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులను ఈసందర్భంగా భువనేశ్వరి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి ఒక్కొక్క కుటుంబానికి ఆర్థిక సాయంగా 3లక్షలు రూపాయలు చెక్కును అందజేశారు. ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో అవినీతి పాలన రాజ్యమేలుతోందని, ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పరిపాలనపై దృష్టి పెట్టకుండా కేవలం అక్రమార్గంలో డబ్బు సంపాదించే దానిపై జగన్ సర్కారు దృష్టి పెట్టిందన న్నారు. రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పేం దుకు సిద్ధంగా ఉన్నారని, అవినీతి పాలన నుంచి రాష్ట్రం విముక్తి చెందాలంటే జగన్‌ను ఇంటికి సాగనంపాలని అందుకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా పొరుగు రాష్ట్రాలకు తరలి పోతున్నాయని ఆదాయం లేక లక్షల కోట్లు అప్పులు పెరిగిపోయి ఇదంతా ఆంధ్ర రాష్ట్ర ప్రజల నెత్తిన పడుతుందన్నారు. మరో రెండు నెలలో ఈ రక్షస పాలన నుండి రాష్ట్రం విముక్తి చెందుతుందన్నారు. పలమనేరు నియోజకవర్గంలో అమర్నాథ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనాథ్ రెడ్డి, మండల, నియోజకవర్గ పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## డాక్టర్ పిసి.రాయలు ఆధ్వర్యంలో ఘనంగా కస్తూర్బా గాంధీ వర్ధంతి వేడుకలు




**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** గురువారం కస్తూర్బా గాంధీ 79 వ వర్ధంతి సందర్భంగా స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయం నందు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి.రాయలు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు పి రామచంద్రారెడ్డి రుద్రరాజు శ్రీదేవి బండి మలసోదన్ రెడ్డి ఉదయగిరి కృష్ణమూర్తి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొని కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయల్ గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, వారి సేవా తత్పరతను, వారు చేసిన సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కస్తూరిబా గాంధీకి నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ 79వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పి.రామచంద్రారెడ్డి, రుద్రరాజు శ్రీదేవి, బండి.మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి, కృష్ణమూర్తి, గాది. సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొని కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీకి వర్ధింతిని ఘనంగా నిర్వహించామని చెప్పారు. కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు గత 20 సంవత్సరాలుగా పేదలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పి సి రాయలు చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాటిపేరి చెరువు ఆక్రమణ !



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కాటిపేరి గ్రామపంచాయతీ నందు కాటిపేరి పెద్ద చెరువు, కొత్త ఒడ్డు రెండూ ఆక్రమణకు గురైనాయి.కాటిపేరి చెరువులో మట్టిమాఫియా కూడా అధికంగా ఉందని తెలియడంతో ఈ సమస్యను కాటిపేరి గ్రామ రెవిన్యూ అధికారి వారి దృష్టికి తీసుకొని వెళ్ళగా నేడు వి.ఆర్.ఓ వేణుగోపాల్ కాటిపేరి చెరువును సందర్శించి, ఆక్రమణ వాస్తవమేనని ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి చెరువుని సర్వే చేయించి ఆక్రమణలు తొలగిస్తామని, ఈ సమస్య పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తానని, చెరువుకు చుట్టూ టెంచ్ ఏర్పాటు చేస్తామని విఆర్ఓ వేణుగోపాల్ తెలియజేశారు.

## కాలేయ బాధితునికి
# రూ.లక్ష విరాళం అందించిన జీజేఎం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కాలేయ సంబంధిత వ్యాధితో భాధ పడుతున్న చిన్నారి సుశాంత్‌కు చికిత్స అందించడానికి జీజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. చిత్తూరు నగరం లోని 8వ డివిజన్‌కు చెందిన మనోజ్ తన కుమారుడైన సుశాంత్ 7 సం తీవ్రమైన కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడని తనకు వైద్యం చేయించే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గురువారం లక్ష్మీ నగర్ కాలనీ నందుగల జీజేఎంను ఆశ్రయించడంతో స్పందించి తక్షణమే ఒక లక్ష రూపాయలను బాధితుని తండ్రి మనోజ్‌కు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు గురజాల చెన్నకేశవులు నాయుడు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధితో మహిళలు బాసటగా నిలవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్వయం ఉపాధితో ప్రతి మహిళ ఆర్థిక స్వాలంబన సాధించి తద్వారా కుటుంబాలకు బాసటగా నిలవాలని సెట్విన్ సీఈవో మురళీకృష్ణ, రిటైర్డ్ కమిషనర్ పి.మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మబ్బు సూర్యనారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్, సెట్విన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథులుగా విచ్చేసి శిక్షణను ప్రారంభించి ప్రసంగించారు. ట్రస్ట్ అందిస్తున్న ఉచిత టైరింగ్ శిక్షణలోని మెలకువలు అంధబుచ్చుకొని తద్వారా స్వయం ఉపాధితో అర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. హోటల్ రంగంలో రాణిస్తున్న మబ్బు సూర్యనారాయణరెడ్డి గత 15 ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలతో మహిళలకు, విద్యార్థులు, దివ్యాంగులు, పేదలకు ఆదరణ కల్పించడం అభినందనీయమన్నారు. మబ్బు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతో సమాజ హితం కోసం కృషి చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రస్తుతం పేద మహిళలు 50 మందికి రెండు బ్యాచ్లుగా టైలరింగ్ ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని తద్వారా చక్కటి స్వయం ఉపాధితో అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభినయ ఆర్ట్స్ కార్యదర్శి బీఎస్.రెడ్డి, ట్రస్ట్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యయస్థాపకుడు లార్డ్ మౌంట్ బేడన్ పావెల్ 167 జన్మదినంను పురస్క రించుకుని ప్రపంచ ఆలో చనా దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణి చేశారు. అనంతరం బాబుగ్రహారం మునిసిపల్ హైస్కూల్ లో బేడన్ పావెల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అడల్ట్



రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేస్తున్న
స్కౌట్స్ అండ్ గైడ్స్

రిసోర్స్ కమిషనర్ ఎం.ఎం. రెడ్డి మాట్లాడుతూ 1907లో ఇంగ్లాండ్ లోని బ్రౌన్ సీ ఐలాం డ్ 8 మందితో మొట్టమొదటి స్కౌట్ క్యాంపు ను ఏర్పాటు చేశారని, 1857 ఫిబ్రవరి 22న బేడన్ పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా థింకింగ్ డే గా జరుపుకుంటారని అన్నారు. చదువుకుంటూ, జీవన నైపుణ్యాలు, దేశ భక్తి పౌరులుగా, స్నేహ భావం, సేవాతత్పురత, క్రమశిక్షణ, ధైర్య సాహస కృ త్యాలు, ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో నైనా ఎదుర్కొనే శక్తి ఆత్మవిశ్వాసం నింపేం దుకు దోహద పడుతుందన్నారు. ఈ సంస్థ ప్రపంచములో 279 దేశాలలో పని చేస్తుంది. 79 దేశాలలో ఆయా ప్రభుత్వాలే నడుపుతున్నాయన్నారు. కార్యాలయ కమిషనర్ టి.రమేష్‌బాబు మాట్లాడుతూ రానున్న శ్రీకాళహస్తీశ్వరుని మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలలో సేవ చేసేందుకు సిద్ధంగా ఉండాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ లను కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కమీషనర్ సి. పార్వతి, డిటిసి సావిత్రి, యూత్ చైర్మన్ ఎస్ కె. అజారుద్దీన్, స్కౌట్ మాస్టర్లు ధనుష్, యోగానంద, గైడ్ కెప్టెన్లు జయశ్రీ, సులోచన, స్కౌట్స్ అండ్ గైడ్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ ఇచ్చే వారికే మన ఓట్లు : యుటీఎఫ్ పిలుపు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సిపిఎస్, జిపిఎస్ విధానాలు కార్పొరేట్‌కు లాభాలు వచ్చే విధానాలు మాత్రమే నని, పాతపెన్షన్ మాత్రమే ఉద్యోగ ఉపాధ్యాయుల, ప్రజలకు లాభం అని తెలిపారు. కనుక పాత పెన్షన్ ఇచ్చే పార్టీలకే ఓట్లు వేయాలని యూటీఎఫ్ పిలుపునిస్తుంది అని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తెలియజేశారు చిత్తూరు జిల్లాలో యూటీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈరోజు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయిన ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనవరి నెల 28వ తేదీన రాజమండ్రిలో వేలాది మందితో ఓట్ ఫర్ ఓపిస్ నినాదంతో సదస్సు జరిగిందని తెలిపారు. ఈ సదస్సుకి సిపిఎం, సిపిఐ, ఆమాద్మీ, బిఎస్పీ మాత్రమే హాజరయ్యి పాత పెన్షన్ మేనిఫెస్టోలో పెడతామని చెప్పారని, వారందరికీ అభినందిస్తున్నామని తెలిపారు. అలాగే మిగిలిన పార్టీలు ఇంతవరకు వారి వైఖరి స్పష్టం చేయకపోవడం సరి కాదని తెలియజేశారు. సీపిఎస్, జిపిఎస్ విధానంలో ఎన్ఎస్డిఎల్‌లో సొమ్ముని కుదవ పెట్టడం ద్వారా ఉపాధ్యాయులకు ఎలా లాభము వస్తాయో ప్రభుత్వాలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో పిఎఫ్.ఆర్డి.ఏ చట్టాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ మిగిలిన రాజకీయ పార్టీలు రాష్ట్రాల్లో ప్రజా పోరాటానికి ఈరోజు ఓపిఎస్ విధానాన్ని తిరిగి వస్తున్నాయని తెలియజేశారు. కనుక ప్రజా పోరాటాలకు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయడం కోసం పార్టీలు సిద్ధం కావాలని చెప్పారు. కార్పొరేట్ ల లాభాల కోసం సృష్టించబడిన సిపిఎస్ విధానాన్ని పూర్తిస్థాయిలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఇచ్చిన పిలుపుని ఉపాధ్యాయులు ఉద్యోగుల్లో ప్రజల్లో ప్రచారం చేయాలని కోరారు.. రాష్ట్రంలో 14 వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశా లలు ఉన్నాయని,ఈ పాఠశాలలు భవిష్యత్తులో కొనసాగించుకోవడం కష్టమైన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ పాఠశాలలలో మరొక ఉపాధ్యాయుని నియమించాల్సిన రాష్ట్రం ప్రభుత్వం అత్యంత తక్కువ మంది ఉపాధ్యాయులకు నోటిఫికేషన్ ఇవ్వటం సరికాదని తెలిపారీ. ఇప్పటికైనా పున పరిశీలించి ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయో ఒక స్పష్టమైన గణాంకాలను విడుదల చేయాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులు ఏపీజేఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం దగ్గర ఉంచిన డిమాండ్స్ ఆర్థిక బకాయిలు చెల్లించాలని, 2023 నుంచి ఐ.అర్.30% చెల్లించాలని డిమాండ్ చేస్తూ దశలవారి పోరాటానికి పిలుపు నిచ్చిన ప్రభుత్వం స్పందించలేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి వ్యాయమైనటువంటి డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ మాట్లాడుతూ 14 సంవత్సరాలు పోరాటం చేసి వెట్టి చాకిరీ విధానమైన అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయించుకున్నామని ,మరలాఇప్పుడు 2024 డిఎస్సి లో తిరిగి అప్రెంటిస్ విధానం ప్రవేశపెట్టడం సరికాదని విమర్శించారు. అప్రెంటిస్ విధానం లేని పూర్తిస్థాయి వేతనంతో కూడిన పాటించాలని కోరారు. యుటిఎఫ్ చిత్తూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ఎన్.మణిగండన్ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసి కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నామని, భవిష్యత్తులో పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకుంటామని, అందరూ యూటీఎఫ్ చేసే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పి. సుధాకర్ రెడ్డి, సహాధ్యక్షులు పి ఆర్ మునిరత్నం, ఎస్. రెహానా బేగం, నాయకులు రెడ్డెప్ప నాయుడు, దీనావతి, ఎస్ పి బాషా, ఏకాంబరం, సరిత, పార్థసారథి, ఎం వి రమణ, వంశీ కృష్ణ ,మునికృష్ణయ్యా, రాజేంద్ర, చంద్ర, నాగరాజ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న
రాష్ట్ర యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు



గురు దక్షిణామూర్తి అభిషేకంలో దేవస్థానం చైర్మన్

## వైభవంగా గురుదక్షిణామూర్తి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సందర్భంగా శ్రీ మేధా గురు దక్షిణామూర్తి స్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు దేవస్థాన అధికారులు దేవస్థానం ప్రధాన అర్చకులు తదితరులు  పాల్గొన్నారు.

## యూనివర్శిటీలో వీసీ ఆకస్మిక తనిఖీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని  ఇంజనీరింగ్ విభాగం, క్యాంటీన్ లను వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి గురువారం ఆకస్మకంగా తనిఖీ చేపట్టి ఉద్యోగుల హాజరు, పనితీరుపై నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ కళాశాల కార్యాలయ సమయంలో 13 మంది గైరహాజరుపై వివరాలు తీసుకొని సంబంధిత ఉద్యోగులకు మెమోలను జారీ చేశారు. సమయపాలన విషయంలోనూ ఖచ్చితంగా వుండాలని ఉద్యోగులకు నిర్దేశం చేశారు. ఇకపై ఎస్వీయూలోని ఎంటెక్, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సహాయకులుగా కాంట్రాక్టర్లను  వినియోగించుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగంలో మరమ్మత్తులు చేపట్టాల్సిన కట్టడాలను సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సహకారం గుర్తించి మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. తద్వారా విద్యార్థులకు ఫీల్డ్ పై అవగాహన వస్తుందన్నారు. క్యాంటీన్‌లో ఆహార, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.



## ఫ్యాన్ రెక్కలు విరిగితే పైసాకి పనికిరాదు

**- జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు**

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :  శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణం లోని బస్టాండ్ సెంటర్ నుండి పెళ్లి మండపం వరకు గాంధీ వీధిలో పట్టణ ఉపాధ్యక్షులు జ్యోతి రామ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి  వినుత కోటా నిర్వహించారు. వినుత కోటాకి క్రేన్ ద్వారా బారీ గజమాల తో, పూల వర్షంతో, బాణసంచాతో, వాయిద్యాలతో , మంగళ హారతులతో నాయకులు, జనసైనికులు. స్వాగతం పలికారు. ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టి కింద పడేసి వినుత కోటా  ప్రభుత్వంపై నిరసన తెలిపారు. టౌన్ లో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్‌ని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరారు. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.  ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, నాయకులు జ్యోతిరామ్, పేట చిరంజీవి, రవి కుమార్ రెడ్డి, పేట చంద్ర శేఖర్, దండి రాఘవయ్య, రవి కుమార్ రెడ్డి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, శారద, రాజేష్, సురేష్, హేమంత్ గౌడ్, పెద్ద ఎత్తున నాయకులు , జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ తప్పుడు నివేదికతోనే ఇసుక దోపిడీ

- జిల్లాలో ఇసుక దందా అధికారులకు కనిపించలేదా.?
- భారీ యంత్రాలతో ఇసుక అక్రమం కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడి
- ఇసుకలో దోచుకున్న డబ్బుతోనే జగన్ గెలవాలని కుట్రలు
- టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు నరసింహా యాదవ్ విమర్శ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గ్రీన్ ట్రిబ్యునల్‌కు కలెక్టర్లు ఇచ్చిన తప్పుడు నివేదిక ద్వారా రాష్ట్రంలో వైసీపీ నాయకులు ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్ ఆరోపించారు. గురువారం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ పరిపాలనలో జిల్లాలోని నది పరివాహక ప్రాంతాల్లో ఖనిజ సంపదలను దోచుకుంటూ సాక్షాత్తు జిల్లా కలెక్టర్లు ఇసుక రిచ్ లకు ఎక్కడ అనుమతులు లేవని గ్రీన్ ట్రిబ్యునల్ కు తప్పుడు నివేదికలు ఇచ్చారన్నారు. దీనిపై గ్రీన్ ట్రిబనల్ సభ్యులు విచారణ చేపడితే 100 అడుగుల లోతుకు ఇసుకను తవ్వడాన్ని గుర్తించిందన్నారు. ఉమ్మడి జిల్లాలో స్వర్ణముఖి, ఆరనియార్ నది పరివాహక ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల పరివేక్షణలో రాత్రికి రాత్రి భారీ జెసిబి లతో టన్నులకు టన్నులు యదేచ్ఛగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలించి కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. దోపిడీపై టిడిపి నాయకులు జిల్లా కలెక్టర్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఉమ్మడి జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై రూ 18 కోట్లు జరిమానా విధించడం ఇందుకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కొత్తగా జిల్లాకు వచ్చిన కలెక్టర్, ఎస్పీ స్పందించి జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిటిడి, నగరపాలక సంస్థ, స్మార్ట్ సిటీ నిధులతో జరిగిన పనులపై జిల్లాలో జరిగిన ఖనిజ సంపద దోపిడీపై విచారణ చేయించి దోషులను శిక్షిస్తామన్నారు. రాష్ట్రంలో అక్రమంగా దోచుకున్న సొమ్ముతో జగన్ రానున్న ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో చేస్తున్న రివర్స్ టెండర్రింగ్ లాగా ఇక్కడ జరిగిన పనులపై రానున్న టిడిపి, జనసేన ప్రభుత్వ హయాంలో విచారణ చేపట్టి లెక్కలు బయటికి తీసి అవినీతిపరులు శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు ఊకా విజయ్ కుమార్, మునిస్వామి యాదవ్, బి ఎన్ కండ్రిగ టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు శివకుమార్, మునికృష్ణ, చంగయ్యా, కృష్ణయ్య, సురేష్ పాల్గొన్నారు.




# చంద్రగిరి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మలిక గర్గ్

**తిరుపతి అర్బన్ మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న మలిక గర్గ్ (ఐపీఎస్) సమర్ధవంతంగా సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణ ధ్యేయంగా నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తూ తన కార్యాచరణను అమలు చేస్తున్నారు.అందులో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ  మలిక గర్గ్ (ఐపీఎస్) తిరుపతి జిల్లా, చంద్రగిరి సబ్ డివిజన్,చంద్రగిరి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ గదులను పరిశీలించారు. అనంతరం ఎస్.హెచ్.ఓ స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నందు పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు చేయుటకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి బాధితులకు సరైన న్యాయం చేయాలనీ,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,మహిళా సంబంధిత నేరాల పట్ల వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధి గుండా ప్రధాన జాతీయ రహదారులు వెళుతున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.ముఖ్యంగా రంగంపేట-భాకరాపేట ఘాట్ రోడ్డు జాతీయ రహదారి (ఎన్ హెచ్-71) మార్గం నందు ప్రమాదకరమైన మలుపులు,రోడ్ క్రాసింగ్‌లను గుర్తించి అక్కడ సూచిక బోర్డులు, వార్నింగ్ సిగ్నల్ వ్యవస్థ, స్టాపర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి.అలాగే గాదంకి టోల్ ప్లాజా,రంగంపేట చెక్ పోస్ట్ వద్ద ఆకస్మికంగా వాహనాల తనిఖీలను నిర్వహించి,ఎర్ర చందనం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతూ, హైవే పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రహదారుల యందు తిరుగుతూ నేరాలు జరగకుండా నివారించాలన్నారు.  చంద్రగిరి కోట గ్రామం, శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్లు మార్గం, తొండవాడ పరిసర ప్రాంతాల నుండి హైవే రహదారుల వరకు నిరంతరం గస్తీ కాచుటకు బ్లూ కోల్ట్స్ బీట్ సిస్టంను బలోపేతం చేసి, మరింత సమర్ధవంతంగా పనిచేసి నేర నివారణ చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఉన్న కేడీలు, బీసీలు, డిసీలు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై ప్రత్యేకమైన నిఘా ఉంచుతూ, సాంప్రదాయకమైన వేగు వ్యవస్థను బలోపేతం చేసుకుని,రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఎప్పుడు సిద్ధంగా ఉండాలన్నారు.  పోలీస్‌స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదుదారుల యొక్క ఫిర్యాదులను స్వీకరించి చిన్న సమస్య గా ఉన్నప్పుడే ఇరుపక్షాలను పిలిపించి,వారితో మాట్లాడి, వారిని రాజీ చేయించి,ఎటువంటి నేరం జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలి. పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకొని సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణ తో



నడుచుకుంటూ అలసత్వం ప్రదర్శించకుండా, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా,మానవతా దృక్పథంతో ఉండి, స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి మేమున్నామనే ధైర్యాన్ని ఇచ్చి ఫిర్యాదుదారులకు భరోసా ను కల్పించాలన్నారు.  పోలీస్ స్టేషన్ విలేజ్ పోలీస్ ఆఫీసర్ (విపీఓ)లు, మహిళా సిబ్బంది నేటి సమాజంలో గృహ నిర్బంధ మహిళా సంబంధిత విషయాలను, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను,  ఏదైనా అనుకోని సంఘటనలు జరిగి ఉంటే తమ ఎస్.హెచ్.ఓ కు తెలియపరచాలని విపిఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి డిఎస్పి శరత్ రాజ్ కుమార్,చంద్రగిరి సీఐ రామయ్య,ఎస్ఐలు, చంద్రగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పీ సీఈవో గ్లోరియా

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా గ్లోరియా గురువారం భాధ్యతలను స్వీకరించారు. ఇది వరకు ఇంచార్జ్ సీఈవోగా బాధ్యతలు నిర్వహించిన ప్రభాకర్ రెడ్డిని స్థన చలనం కల్పించడంతో ఆ స్థానంలో భాగంగా భాధ్యతలు చేపట్టారు. అనంతరం  జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎస్. షన్మోహన్‌ను మర్యాద పూర్వకంగా క్యాంప్ కార్యాలయంలో కలిశారు.





## ఆర్కే వీబి పేట పంచాయితీ రాజులకండిగ గ్రామం సందర్శించిన జనసేన నాయకులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నియోజక వర్గం యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అక్క ఆరోగ్య స్థితిని విచారించి పరామర్శించిన జనసేన పార్టీ, అభ్యర్థి డాక్టర్ పొన్న యుగంధర్ పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరోగ్యం కుదుటపడాలని కోరు తూ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శిలు రాఘవ, నరేష్,కార్వేటి నగరం మండల ప్రెసిడెంట్ రాజేష్, కార్వేటి నగరం మండల ప్రధాన కార్యదర్శి రుద్రలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు సేవలు మరువలేనివి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపిశెట్టిపల్లి పంచాయతీ చెందిన రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు సేవలు మరువలేవని తెలుగుదేశం పార్టీ నాయకులు నిధి అన్నారు. రెండో వర్ధంతి సందర్భంగా అతని సమాధి వద్ద టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు చెల్లయ్య మురుగయ్య కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## రైతులకు మామిడిపై అవగాహన అవసరం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మామిడి సాగు పై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి దశరథరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నడవలూరులో పలు మామిడి తోటలను సందర్శించారు. ఈ నేపథ్యంలోనే రైతులు మామిడి పూత సక్రమంగా రాలేదని అతని దృష్టికి తీసుకువచ్చారు. మామిడి పూత రావడానికి తీసుకోవలసిన సస్యరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ మండల అధికారి సునీల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ప్రదానం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి చేతుల మీదగా గురువారం ప్రధానం చేశారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జాండ్లవారిపల్లి గ్రామపంచాయతీ, గుండ్లకాడపల్లెకు చెందిన సురేంద్రనాథ రెడ్డికి రూ. 3లక్షల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. సురేంద్రనాథ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేసుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. దీంతో మంత్రి ప్రభుత్వం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పీఏ ముని తుకారాం, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు హరినాథ రెడ్డి, సర్పంచులు నాగిరెడ్డి, అన్సర్ బాషా, వైఎస్ఆర్సీపీ నాయకులు చెంచురెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, కోటా వెంకటరమణ, శ్రీనాథ నాయుడు, కరీముల్లా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, అమరనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బలిజ కులస్తుల వ్యక్తిగత వివరాలు సేకరణ పై ఆంతర్యం ఏంటి.?

**ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు వివరాలను ఇచ్చాం తొలగించండి : కమిషనర్ కు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వినతి**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతిలో అత్యధికంగా ఉన్న బలిజ కులస్తుల వ్యక్తిగత వివరాలు బిఎల్వోలు సేకరిస్తున్నారని దీనిపై వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ డిమాండ్ చేశారు. బలిజ కులస్తుల వ్యక్తిగత వివరాలు, దొంగ ఓటర్ల తొలగింపులో నిర్లక్ష్యం వహించడంతో గురువారం ఓటరు నమోదు అధికారి, ఆపరేషన్ కమిషనర్ అతిథి సింగ్ ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తిరుపతిలో మహిళా సంఘాలు, బలిజ కులస్తుల సమస్య ఎదురవుతుం దని వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారని మండిపడ్డారు. దీనిపై ఓటర్ నమోదు అధికారి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. 2023లో బిఎల్ఓలు ఓటర్ జాబితా ఇంటింటికి వెరిఫికేషన్ లో తప్పులను గుర్తించారని, తుది జాబితాలోని తప్పులు తడాఖా ఉన్న జాబితా నుంచి తొలగించలేదన్నారు. బిఎల్వోలు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. నియోజకవర్గ పరిధిలో 7, 8, 9 పోలింగ్ బూతులలో బి.ఎల్.ఏలు 10 రోజుల పాటు ఇంటింటికి తిరిగి గుర్తించిన డెత్ ఓటర్లు, డబుల్ ఎంట్రీలు, ఫేక్ ఓటర్లు, ఆప్సెంటీ ఓటర్లు, షిఫ్టింగ్ ఓటర్లు, అడ్రస్సులు లేని ఓటర్లు ను జాబితా నుంచి ఇంతవరకు తొలగించలేదఅన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి సేకరించిన దొంగ ఓట్లు తొలగించుకోవడం ఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. 2023 ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లను 2024 డ్రాఫ్టో జంబ్లింగ్ సీరియల్ నెంబర్లను, డోర్ నెంబర్లను ఓటర్లను తొలగించకుండా 2024 డ్రాఫ్టో మేము గుర్తించలేని విధంగా గందరగోళంలోకి నెట్టేందుకు ఎన్నికల అధికారులు ఈ విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. దొంగ ఓట్లను తొలగించి 2024 లో వచ్చిన కొత్త ఓటర్ లిస్టు సవరణతో నూతన జాబితాలో తాము గుర్తించిన డెత్, డబుల్ ఎంట్రీలు, షిఫ్టింగ్ దొంగ ఓటును బూతులు వారిగా పరిశీలించి తొలగించకపోతే సాక్షాదారులతో ఎన్నికల అధికారులపై నాయిస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. పైన తెలిపిన డివిజన్లో గుర్తించలేని ఓటర్లుగా ఉన్న 200 మంది ఓటర్ల జాబితాలో ఉన్నారని, వాటి వివరాలను గురించి బిఎల్వోలు సరైన సమాధానం రావడం లేదన్నారు. వెంటనే తాం ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా దొంగ ఓట్ల జాబితాలోని వివరాలను ఓటర్ నమోదు అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు వూకా విజయ కుమార్, జె. బి. శ్రీనివాస్, కంకణాల రజనీకాంత్ నాయుడు, రఘు పాల్గొన్నారు

# సంస్కృతి వర్సిటీలో ముగిసిన సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ద్వైత వేదాంత శాస్త్రంలోని తర్కతాండవం అనే గ్రంథం పై జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో రెండు వారాలు పాటు జరిగిన జాతీయ సదస్సు గురువారం రమారంజన్ ఆడిటోరియంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ వైస్-ఛాన్సర్ ప్రొఫెసర్ శ్రీనివాస వర్కేడి విచ్చేసి మాట్లాడారు. ఈ తర్కతాండవం అనే గ్రంథం న్యాయ శైలిలో చెప్పినటువంటి సిద్ధాంతాలని ద్వైత మత రీతిగా ఖండిస్తూ వాటి సిద్ధాంతాలను ద్వైత మతమనుసరించి నిరూపించడం జరిగిందని, అటువంటి గ్రంథాన్ని ఈ రెండు వారాలపాటు అధ్యాపనం చేయడం జరిగిందని వివరించారు. ఇటువంటి కారుషాలను ద్వైత వేదాంత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని ఆయన వివరించారు. వేదాంత శాస్త్రాల్లో ఉన్నటువంటి ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని తద్వారా నిజజీవితంలో జీవితాన్ని చక్కగా నిర్మించుకోవాలన్నారు. అనంతరం కార్యశాలను నిర్వహించిన ఆయోజకులను అభినందించారు. అనంతరం కర్ణాటక సంస్కృత యూనివర్సిటీ శాస్త్రసంకాయ ప్రముఖులు ఆచార్యులు వీరనారాయణ పాండురంగీ ద్వైత వేదాంత శాస్త్రంలో సిద్ధాంత ప్రతిపాదనలో గ్రంథము ఎంతో ప్రముఖమైనదని, అటువంటి గ్రంథాన్ని గొప్పదైనటువంటి విద్వాంసులచే ఇక్కడ అధ్యాపనంగా తీసుకోవడం చాలా ప్రశంసనీయ అంశమన్నారు. ఈ రెండు వారాలపాటు చక్కటి చర్చ గోష్టి ఈ యొక్క శాస్త్రం పైన జరగడం ఆనందదాయకమైన వివరించారు. అనంతరం మహా మహోపాధ్యాయ ఏ హరిదాసభట్టు ఈ గ్రంథం పై ఉన్నటువంటి సారాంశాన్ని సంక్షిప్తంగా తెలియజేశారు. న్యాయ సిద్ధాంత శైలిలో ఉన్నటువంటి ఈ గ్రంథం శైలీ దృష్ట్యా చాలా కఠినంగా ఉన్నప్పటికీ, అందులోని అంశాలు చాలా విలువైనవని వివరించారు. సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ద్వైత వేదాంత శాస్త్రంలో ఈ గ్రంథం పైన చక్కటి కార్యశాలను ఈ రెండు వారాలపాటు ద్వైత వేదాంత విభాగం ద్వారా నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ గ్రంథం శాస్త్ర అధ్యయనం దృష్ట్యా ఎంత విలువైనదని ఆయన తెలియజేశారు. ప్రత్యేకించి విశ్వవిద్యాలయం ద్వారా ఈ విధమైనటువంటి కార్యశాలను విద్యార్థులకు ప్రతి శాస్త్రంలో నిర్వహించి ఆయా శాస్త్రాల్లో ఉన్న జ్ఞానాన్ని విద్యార్థులకు తెలియజేస్తున్నామని తెలియజేశారు. దర్శన సంకాయ డీన్ ప్రొఫెసర్ వి.విష్ణు భట్టాచార్యులు మాట్లాడుతూ దర్శన స్కూల్ ద్వారా పది రోజుల ద్వైత వేదాంత సంబంధిత తర్కకాండవనే శాస్త్ర అధ్యయన కార్యక్రమాన్ని ద్వైత విభాగం ద్వారా చేపట్టడం ఎంతో ఆనందదాయకమని, ప్రతి ఒక్కరు కూడా ఈ తర్కతాండవం అనే గ్రంథంలో ఉన్నటువంటి విషయాలను చక్కగా అధ్యయనం చేయడం జరిగిందని తెలియజేశారు. ద్వైత వేదాంత విభాగ ఆచార్యులు శంకర్ నారాయణ అడిగా ఈ రెండు వారాల కార్యశాల రిపోర్ట్ ను చదివి వినిపించారు. అనంతరం ద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ఈ కార్యశాల కోఆర్డినేటర్ ఆచార్య నారాయణ మాట్లాడుతూ ద్వైత వేదాంత విభాగం ద్వారా ఈ కార్యాశాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగిందని, అధ్యాపకులు విద్యార్థులు అందరూ కూడా శాస్త్రాన్ని అధ్యయనం చేయడానికి ఈ కార్యశాలలో పాల్గొన్నారని, శాస్త్ర జ్ఞానాన్ని పొందారని ఆయన సూచించారు. చివర్లో అందరికీ ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ద్వైత వేదాంత ఆచార్యులు, ఇతర విభాగ అధ్యాపకులు, విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆవుల పబ్బం చాటింపులి

**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండలం లోని పరికిదొన పరిసర ప్రాంతాలైన పద్నాలుగు గ్రామాలకు సంబందించి ఆవుల పబ్బం పండుగ కు చాటింపును గురువారం అర్ధరాత్రి వేస్తారని,ఆవుల పబ్బం ఫిబ్రవరి 29,మార్చి ఒకటి న జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియజేశారు.

# రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారు

### యువత మత్తుకు బానిసలు చేసి వైసీపీ ప్రభుత్వం దోచుకుంటుంది
### రాష్ట్రాన్ని పాలించే హక్కు వైసీపీకి లేదు
### వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేసి యువతను మత్తుకు బానిస చేసి యువతను విద్యార్థులను సైకోలుగా మార్చి వైసిపి ప్రభుత్వం దోచుకుంటుందని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ విమర్శించారు. సీఎం జగన్మోహనరెడ్డికి రాష్ట్రాన్ని పాలించే సామర్థ్యం, ప్రతిభ లేవన్న విషయం, అయన ఐదేళ్ల పాలన రుజువు చేసిందని, కావున రాష్ట్ర ప్రయోజనాల రీత్యా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల్ని ఓడించి, జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక హెూదా, పోలవరం, కడప ఉక్కు, రాజధాని, రాయలసీమ , ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజి ఇవేవి సాధించడం చేతకాని సీఎం జగన్మోహనరెడ్డి, వై నాట్ 175 అంటూ కామెడీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మోదీ దేశాన్ని సర్వనాశనం చేస్తే, జగన్ రాష్ట్ర సంపదనంతా లూటీ చేశారని విమర్శించారు. జగన్ కు ఓట్లేయడానికి ప్రజలెవరూ సిద్ధంగా లేరని, అందుకే సిద్ధం పేరుతో జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారని చెప్పారు. జగన్ ఏలుబడిలో పేద, మధ్యతరగతి వర్గాలకు తీరని ద్రోహం జరిగిందని, వాళ్లంతా జగన్ సర్కారును సాగనంపడానికి సంసిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు వైకాపా, టీడీపీ, జనసేనల్లో ఏ పార్టీకి ఓట్లేసినా అవి చేరేది బీజేపీకేనని, ఈసారి మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగించి, రాజ్యాంగాన్ని మార్చేస్తారని చెప్పారు. అప్పుడు ప్రజలకు ఇదే చివరి ఓటింగ్ ఔతుందని, 2029లో ఓటేసే పరిస్థితి ఉండబోదని హెచ్చరించారు. దేశ భవిష్యత్తు కోసం వీసీకే పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీగా కొనసాగుతోందని చెప్పారు. రాష్ట్రంలో కూడా తమ పార్టీ ఇండియా కూటమితో కలిసి పోటీ చేస్తుందన్నారు. ఈనెల విజయవాడలోనే 23న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి రెండో సమావేశం జరుగుతుందని, తదుపరి మార్చి 5న వీసీకే పార్టీ ఆధ్వర్యంలో మదనపల్లెలో ఇండియా కూటమి బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. మదనపల్లెలో జరిగే ఇండియా కూటమి బహిరంగ సభకు వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తిరుమావళవన్, ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల, కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మాణిక్కం ఠాకూర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి. లక్ష్మీనారాయణ, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యంలతోపాటు పలు ప్రగతిశీల పార్టీలు, సంఘాల నేతలు హాజరౌతారని తెలిపారు. కావున ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ సభకు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వీసీకే పార్టీ నాయకులు మురుగేషన్ ప్రభు, రమేష్, మోహన్, శ్రీనివాసులు, రెడ్డెప్ప, రెడ్డిప్రసాద్, చౌదప్ప, మణి పాల్గొన్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలలో సగం మాదిగలకు కేటాయించాలి

### మాదిగ సంక్షేమ సంఘం చైర్మన్ పి. సుబ్బయ్య డిమాండ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అన్ని రాజకీయ పార్టీలు మాదిగ, మాదిగ ఉపకులాలకు 2024 ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో సగం సీట్లు కేటాయించాలని మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వందలాది మంది మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సుబ్బయ్య మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాలకు ఇప్పటివరకు కొన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేశాయన్నారు. తమను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని వారు మాత్రం రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో 50 లక్షల పైగా మాదిగ, మాదిగ ఉప కులాలు జనాభా ఉన్నారని చెప్పారు. ఇప్పటివరకు తమకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా తక్కువ సీట్లు కేటాయిస్తూ వచ్చారని అన్నారు. మాదిగ మహాజన సంఘం అధ్యక్షుడు కరాటపు సుధాకర్ బాబు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా ఎస్సీ రిజర్వేషన్లు మాదిగ, మాదిగ ఒక కులాలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. రాజకీయ పార్టీలు ఎస్సీలకు అండగా ఉంటామని, న్యాయం చేస్తామని చెబుతూనే వెన్నుపోటు పొడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సగం స్థానాలైనా తమకు కేటాయించినప్పుడే మాదిగలకు న్యాయం చేసినవారవుతారని తెలిపారు. 2024 ఎన్నికల్లోనైనా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఎస్సీలకు సముచిత ప్రాధాన్యత ఇచ్చి సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళితుల సత్తా ఏమిటో చవిచూడాల్సి వస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ పి.గోపి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎస్సీలు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. రాజకీయ పార్టీలు పంచాయితీల నుంచి పార్లమెంట్ వరకు మాదిగలకు అన్యాయం చేస్తూనే వస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై అలా కాకుండా ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో సగం సీట్లు కేటాయించాలని అంబేద్కర్ ఆలోచనలను ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహావీరుల సంఘం అధ్యక్షుడు కారుమంచి చిరంజీవి, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శంకర్, ఆది జాంబవ సంఘం అధ్యక్షులు టి కృష్ణ ఆది జాంబవ అరుంధతి ఫెడరేషన్ ఎం గంగాధరం, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు అమర్నాథ్, ఎమ్మార్పీఎస్ వేలూరు రాజేంద్ర, ఎం ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుడు వాళముని, పాల్గొన్నారు.